# ఆకాశమే హద్దు

సమాజాన్ని ముందుండి నడిపిస్తున్న
మహిళా అధికారిణుల అంతరంగం

పి.ఆర్. సుబాష్ చంద్రన్

ఎమెస్కో

**Aakaasameehaddu**
P.R.Subash Chandran

**ఆకాశమే హద్దు**

**పి.ఆర్. సుబాష్ చంద్రన్**
e-mail : prschandran@gmail.com
సంపాదకులు

**డా॥డి.చంద్రశేఖర రెడ్డి**

సహాయ సంపాదకులు

**ఆ. ఆనందీశ్వర రెడ్డి**

ముద్రణ

**మే, 2011**

ISBN : 978-93-80409-43-6

వెల : **రూ.250/-**

ముఖచిత్రం

**జి.పురుషోత్త్ కుమార్**

డి.టి.పి.

**జి.సౌజన్య**

ప్రింటర్స్

**సాయిలిఖిత ప్రింటర్స్**
హైదరాబాద్.

ప్రచురణ

**ఎమెస్కో బుక్స్**

1-2-7, బానూకాలనీ,
గగన్‌మహల్ రోడ్, దోమలగూడ,
హైదరాబాద్ - 500 029.
ఫోన్ & ఫ్యాక్స్ : 040-23264028.
e-mail : emescobooks@yahoo.com,
www.emescobooks.com

పంపిణీదారులు

**సాహితి ప్రచురణలు**

29-13-53, కాళేశ్వరరావు రోడ్డు,
సూర్యారావుపేట, విజయవాడ - 2.
ఫోన్ : 0866-2436643
0866-6460633
e-mail: sahithi.vja@gmail.com

## అంకితం

తెలుగురాయడం, చదవడం రాని వ్యక్తిని, తెలుగు పాఠకులకు పరిచయం చేసి, ఆంగ్లభాషలో రాసిన వ్యాసాలను తెలుగులోనికి అనువాదం చేసి తెలుగు పాఠకుల మధ్య నాకొక స్థానం కల్పించిన స్వాతి సపరివార పత్రిక సంపాదకులు **వేమూరి బలరాం** గార్కి ఈ పుస్తకాన్ని హృదయపూర్వకంగా అంకితం ఇస్తున్నాను.

# రచయిత

పి.ఆర్. సుబాష్ చంద్రన్ అనే ఈ జర్నలిస్ట్ తమిళనాడులో జన్మించారు. ఆయన 19 సంవత్సరాల వయస్సులో పి.యు.సి. పరీక్ష హాల్లో కాపీకొడుతూ పట్టుపడగా, తండ్రి కోపానికి గురై ఇల్లు వదలి పారిపోయి, కేరళలోని హిందుస్తాన్ కనస్ట్రక్షన్ కంపెనీలో పనిచేస్తుండగా, 1976 లో గోదావరికి వరద వచ్చినప్పుడు నిర్మాణపని నిమిత్తమై ఆయనను ఆంధ్రప్రదేశ్‌కు బదిలీచేశారు. 35 సంవత్సరాల వయస్సులో ఆంధ్ర యూనివర్సిటీలో డిగ్రీ పట్టా పొందారు. అనంతరం కొన్ని కారణాలవల్ల 1990 సంవత్సరంలో చేస్తున్న ఉద్యోగాన్ని వదలి పాలరాతి వ్యాపారం చేస్తూనే భారతీయ విద్యాభవన్‌లో జర్నలిజంలో పోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసారు. చేస్తున్న వ్యాపారాన్ని వదలి ఫ్రీలాన్స్ జర్నలిస్ట్‌గా ఎలైవ్, ఉమెన్స్, ఈరా, దక్కన్ క్రానికల్, ఆంధ్రప్రభ, వార్త, స్వాతి, స్వతంత్ర వార్త, కుముదం, నక్కీరన్ తదితర అనేక పత్రికల్లో నిరంతరాయంగా వ్యాసాలు, కథలు రాస్తున్నారు. అంతేకాకుండా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ (ముంబై) సంస్థ తాలూకు పత్రికలకు కూడా ఆర్టికల్స్ రాస్తున్నారు. ఈ సమయంలోనే అన్నామలై యూనివర్సిటీ నుండి దూర విద్య (డిస్టెన్స్ ఎడ్యుకేషన్) ద్వారా ఎం.ఎలో సైకాలజి పూర్తిచేసారు. వ్యక్తిత్వవికాసం (పర్సనాలిటి డెవలప్‌మెంట్) పై ప్రసంగాలు ఇస్తున్నారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

స్వాతి ఇంటర్వ్యూల తరువాత చదువనేది ఒక గమ్యస్థానం కాదు, చదువు నిరంతరం సాగించే ప్రయాణం లాంటిదే అంటూ ఆ ప్రయాణంలో ప్రస్తుతం ఆయన పి.హెచ్.డి. చేస్తున్నారు. సమాచారం కొరకు prschandran@gmail.com సంప్రదించగలరు.

# ఎందుకీ పుస్తకాలు?

'విజయం సాధించడం ప్రతి ఒక్కరి జన్మహక్కు' అని నా గురూజీ ఎప్పుడూ అంటుంటారు. ఇది కొంతమందికి మాత్రమే లభించిన గుత్తాధిపత్యం కాదు. విజయం సాధించిన ప్రతి గొప్ప వ్యక్తి వెనుక ఒక స్త్రీ ఉంటుందని కథల్లో వింటుంటాం, పుస్తకాల్లో చదువుతుంటాం, సినీమాల్లో చూస్తుంటాం. కాని దానికి తగిన ప్రాధాన్యం అంతగా ఇవ్వం, నిజానికి అసలు పట్టించుకోం కూడా. కాని ఆ వ్యక్తి విజయసాధన వెనుక ఉండే స్త్రీ, విజయాన్ని సాధించిన వ్యక్తికి చేదోడువాదోడుగా ఉండే శక్తి. చంద్రుని దగ్గరకు వెళ్ళిన నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్‌ని గుర్తించినట్లుగా ఆయన చంద్రమండలయాత్రకై ఉపయోగించిన 'అపోలో-II' ను ఎవరు గుర్తిస్తారు? ఈ 'అపోలో-II' అనే రోదసీనౌక లేకుంటే అతను చంద్రమండలయాత్రకు వెళ్ళలేకపోయేవాడనేది నిజమైతే, ఇప్పుడు నేను చెప్పబోయేది సరిగ్గా ఆ 'అపోలో-II' గురించే.

ఈ స్త్రీ కూడా రోదసీనౌక లాంటిదే. అలా ఒక వాహనంగానూ, దానికి సారథిగానూ మారి ద్విపాత్రాభినయం ద్వారా విజయాలను సాధించిన మగువ కనిపించింది. కార్యం సాధించాలంటే ముందు ఆలోచన అవసరం. ఆ ఆలోచనే పనిని సాధించేందుకు ముందడుగు. కానీ కులం, మతం, సంప్రదాయం, ఆర్థిక శక్తి, పురుషాధిక్యత వంటి కొన్ని దుష్టశక్తులు, స్త్రీ ఆలోచనకు అడ్డంకులు కల్గించడంతో సారథి లేని వాహనంలా, వాహనంలేని సారథిలా అయిపోయింది మహిళ. ఎందుకంటే విజయసాధన పురుషుల గుత్తాధిపత్యం అనేది సమాజంలో వినిపిస్తున్న సహజమైన భావన. అప్పుడు అసలు ఈ వాహనమూ, సారథీ రెండూ తానై విజయం సాధించినవారు ఎవరైనా ఉన్నారా అన్న ఆలోచనతో రెండడుగులు ముందుకు వేసానో లేదో నాకు వేల సంఖ్యలో మహిళలు కనపడ్డారు. వారు ఆశయ సాధనకై సమయాన్ని ఉపయోగించిన పద్ధతులు, వేసిన అడుగులు, వారి భావనలూ నన్ను ఆశ్చర్యపరిచి, ఆనందంలో ముంచివేశాయి. అలాంటి గొప్ప వారి విషయాన్ని బయటి ప్రపంచానికి తెలిపే సాధనాలు చాలా తక్కువగా ఉన్నట్లు అనిపించిన నాకు మరొక ఆలోచన తట్టింది.

ఈ రోజు ఇంత పెద్ద దేశాన్ని నడిపించే శక్తుల్లో ఒక శక్తి అధికారగణం (బ్యూరోక్రసి). రాజకీయ నాయకులు శాసనాలు చేసినప్పటికి వాటిని రూపొందించింది మొదలు అమలుపరిచే వరకు కీలకపాత్ర వీరిదే. అంటే పౌర అధికారులయిన సివిల్ సర్వెంట్స్ ప్రజలకు ఉపయోగపడాల్సిన ఒక మహాశక్తి. ఇటువంటి గొప్ప మహిళలను ప్రజలకు పరిచయం చేస్తే, "ఓహో నా ఆలోచనకు, ఈ బ్యూరోక్రసీ మహిళల ఆలోచనకూ తేడా లేదు నేను కూడా వారిలా గొప్పదాన్ని కావచ్చుని" ప్రతి మహిళ అనుకోవాలన్న దానికి తొలి ప్రయత్నమే ఈ పుస్తకం. నా మిత్రుడు డా॥డి.టి.నాయక్. ఐ.పి.యస్. నన్ను 'స్వాతి పత్రిక' వ్యవస్థాపకులు వేమూరి బలరాం గార్కి పరిచయం చేయగా, ఇప్పటి వరకు పురుషుల విజయగాథలు చాలా వచ్చాయి, సాధననే ఊపిరిగా సాధన చేసిన మహిళా అధికారుల స్టోరీస్ రాయండి అని నన్ను ప్రోత్సహించడంతో నా ఈ ప్రయాణం సాగింది. కొంతమంది మహిళా అధికారుల దగ్గరకు వెళ్ళినప్పుడు మహామేధావులు కూడా చెప్పలేని కొన్ని గొప్పవిషయాల్ని వెల్లడించారు, వారు ఎదుర్కొన్న కష్టనష్టాలు, సుఖసంతోషాలు అన్నీ నాతో పంచుకున్నారు. ఒక్కో స్త్రీ ఒక్కో అద్భుత శక్తి. ఒక్కొక్కరి కథ ఒక మార్గదర్శిని. ఈ డెబ్బై రెండు వారాలు ఎలా కొనసాగిందో తెలియలేదు. కాని స్వాతి పత్రికలో ప్రచురించిన ఈ అధికారుల విజయగాథలు కొన్ని వేలమంది అభిమాన పాఠకుల్ని తయారుచేశాయి. ఈ నిజజీవిత కథలు చదివిన, అనేక వేలమంది మహిళలకు, వారు పాటించిన విధానాలు, తెలివితేటలు మంచి స్ఫూర్తినిచ్చాయి.

'ఈ డెబ్బై రెండు వారాల్లో వచ్చిన ఈ మహిళా అధికారుల విజయగాథలలోని కొందరి అనుభవాలు, ఆలోచనలు మాకు కొన్ని మంత్రాలుగా పనిచేశాయని' సివిల్స్‌కి తయారవుతున్న విద్యార్థులు లేఖలు రాసారు. ఈ విధంగా వారం వారం వచ్చిన ఉత్తరాలు నన్ను సాధన చేసే వార్ని వెదికేందుకు మంచి సాధనంగానే మారాయి.

ఆ వెదుకులాటలో ఇప్పటికీ డెబ్బై రెండు కథలే, రేపు 72 వేలు తరవాత 72 లక్షలుగా కూడా లభించవచ్చు. అది ఎప్పుడు అని ఎదురుచూసే సమయంలో స్వాతిపత్రికలోని ఈ సీరియల్స్‌ని చదివిన ఎమెస్కో పబ్లిషర్ విజయకుమార్ గారు ఈ కథలన్నిటినీ ఓ పుస్తకంగా రాస్తే అనేక మంది మహిళలకిది మార్గదర్శిగా మారగలదు అన్న వెంటనే,

అబ్బ ఇంత మంచి ఆలోచన ఇచ్చిన వ్యక్తి దొరకడం నా అదృష్టం అనుకొని ఒక్కక్షణం కూడా ఆలస్యం చేయకుండా సరే అని చెప్పడంతో ఈ దెబ్బై రెండు బ్యూరోక్రాట్ కుసుమాలను ఒక హారంగా పుస్తక రూపంలో తీసుకురావడం జరిగింది. విజయం సాధించడం నా జన్మహక్కు అని మాటలతో ఊరుకోకుండా, తప్పక విజయం సాధిస్తాను అనే చేతలతో ప్రయాణిస్తే... అదే విజయకుమార్‌గార్కి నిజమైన అభినందనలు.

ఎందుకు మీరు ఇలాంటి మరొక సక్సెస్ స్టోరీ సీరియల్ ప్రారంభించకూడదని చాలామంది మిత్రులు అడిగితే ఈ పుస్తకం విజయం సాధిస్తే, కాదు... కాదు ఈ పుస్తకం ఆంధ్రరాష్ట్రంలోని కనీసం కొంతమంది మహిళలకైనా స్ఫూర్తినిస్తే తప్పక మొదలుపెడదామనే ఆలోచన కూడా నాకుంది. 'మధ్యలో మనస్సంటుంది తీపి ఎక్కువ తినలేంకదా! కాని ఆత్మ అంటుంది శ్వాస రోజూ తీసుకుంటాం కదా అని కొంచెంసేపు ఆపుతామా అని'. అందుకే ఇదుగో బయలు దేరుతున్నాను ఇంకా సాధన చేసిన వార్ని వెదుకుతూ...

❊ ❊ ❊

# విషయసూచిక...


| | | |
|---|---|---|
| 1. | నేను ప్రపంచంలోని విజేతల్ని చూసి శక్తి పుంజుకుంటాను | 11 |
| 2. | అమ్మాయి జీవితం, కెరీర్ పూర్తిగా తల్లిదండ్రులపైనే ఆధారపడివుంటాయి | 15 |
| 3. | క్రమశిక్షణ ప్రతిచోటా పాజిటివ్ ప్రభావమే చూపుతుంది | 21 |
| 4. | భర్త నుంచి కోరుకోవాల్సింది కరుణనీ ప్రేమనే, స్వాతంత్ర్యాన్ని కాదు | 25 |
| 5. | "స్త్రీగా పుడితే, మళ్లీ మట్టిలో కలిసేంతవరకూ ఎన్నో కన్నీళ్ళు తాగాలి" | 31 |
| 6. | మిమ్మల్ని నడిపే అభిలాష ఏమిటో అదే మీరు | 36 |
| 7. | స్త్రీలకంటే పురుషులకే పెళ్ళి ఎక్కువ లాభసాటిగా వుంటుంది | 41 |
| 8. | తల్లిదండ్రుల్ని సేవించటమే అసలైన దైవారాధన | 47 |
| 9. | మీరు జన్మతః విజేత, విజయం పొందటం మీ జన్మహక్కు | 51 |
| 10. | జీవితాన్ని సాహసకృత్యంగా మార్చుకోవాలి | 57 |
| 11. | మనమందరం ఉన్నతులు అవటానికే పుట్టాం | 63 |
| 12. | కొన్నిదేశాల్లోని మహిళలకన్నా భారతీయ స్త్రీలకి స్వాతంత్ర్యం ఎక్కువే | 69 |
| 13. | మహిళలకి కావాల్సిన శక్తి అంతా వారిలోనే వుంది | 75 |
| 14. | మీరు ఎంత గొప్పగా ఇస్తే అంత ఎక్కువగా అందుకుంటారు | 81 |
| 15. | చేతలకి ఆధారం ఆలోచనలే. సరైన ఆలోచన మంచి ఫలితాన్నిస్తుంది | 87 |
| 16. | ప్రస్తుతంలో జీవిస్తేనే సక్సెస్ సాధ్యమవుతుంది | 93 |
| 17. | నేర్చుకోవాలనే తపన మన జీవితాన్ని సంతోషమయం చేస్తుంది | 99 |
| 18. | హార్డ్‌వర్క్, నిజాయితీవల్ల మాత్రమే వృద్ధిలోకి రాగలం | 105 |
| 19. | పిల్లలకి మొదటి రోల్ మోడల్స్ తల్లిదండ్రులే | 111 |
| 20. | ప్రతివారూ ఏదో ఒక విషయంలో ప్రత్యేకమైన నేర్పు వున్నవారే | 117 |
| 21. | ఉత్తమమైన జ్ఞానం సంపాదించటానికి అసలైన విద్యాలయం ఇల్లే | 123 |
| 22. | ప్రతి మంచికీ చెడుకీ మనమే బాధ్యులం | 129 |
| 23. | నేర్చుకొనే వారికి ప్రతిక్షణమూ పాఠమే | 135 |
| 24. | వయసు, హోదాలకన్నా మానవవిలువలే మిన్న | 141 |
| 25. | ప్రతి బాధకీ తగిన పరిహారంగా ఓ బహుమతి వుంటుంది | 147 |
| 26. | దేన్నీ పురుషుడి కంచుకోట అని చెప్పటానికి వీలులేదు | 153 |
| 27. | విజయశిఖరాల్ని చేరాలంటే ఎగిరే కళని నేర్చుకోవాలి | 159 |

| | | |
|---|---|---|
| 28. | ఆడపిల్లల్ని మగపిల్లల్ని సమానంగా పెంచటం తల్లిదండ్రుల బాధ్యత | 165 |
| 29. | పురుషులు తమకు సమాన భాగస్వాములుగా స్త్రీలని అంగీకరించాలి | 171 |
| 30. | డబ్బుని, వస్తువుల్ని కోల్పోవచ్చుగానీ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకూడదు | 177 |
| 31. | లక్ష్యం ఓ పయనంలాంటిదే తప్ప గమ్యం కాదు | 183 |
| 32. | ఇల్లే అసలైన విశ్వవిద్యాలయం తల్లిదండ్రులే ప్రొఫెసర్లు | 189 |
| 33. | ఒక విజయం మరిన్ని విజయాలకి దోహదం చేస్తుంది | 195 |
| 34. | ప్రతి ఓటమీ ఇంకా ఎదగమని చెప్పే ఓ సందేశం | 201 |
| 35. | అవకాశం తలుపుతట్టినప్పుడు ముందడుగు వేయాల్సిందే | 207 |
| 36. | బాధ్యతను పంచుకోవటం అద్భుతమైన ఫలితాన్ని ఇస్తుంది | 213 |
| 37. | పేదరికం ఓ అపరాధం కాదు అనర్హత కాదు | 219 |
| 38. | జీవితంలో అన్నీ దక్కేవారు ఎవరూ ఉండరు | 225 |
| 39. | విజయం సాధించటం సంపన్నులకు విద్యావంతులకే పరిమితం కాదు | 230 |
| 40. | అభిలాష లేకపోతే ఎదగటం అసాధ్యం | 236 |
| 41. | నేటి స్త్రీకి ఆకాశమే హద్దు | 242 |
| 42. | పాశ్చాత్యదేశాల స్త్రీలకన్నా ఆసియాఖండ మహిళలే గొప్పవారు | 247 |
| 43. | మీ లక్ష్యాల్ని మీరే స్వయంగా నిర్ణయించుకోవాలి | 253 |
| 44. | జీవితంలో అన్నీ దక్కేవారు ఎవరూ ఉండరు | 259 |
| 45. | నన్నో మహిళగాకన్నా బ్యూరోక్రాట్‌గా గుర్తించడమే ఇష్టం | 265 |
| 46. | మనిషిని ఉన్నతంగా మార్చేది మనసే | 269 |
| 47. | కృతజ్ఞత వుంటే విజయం వరిస్తుంది | 275 |
| 48. | ఎవరికివారు తమ ప్లస్‌లూ మైనస్‌లూ తెల్సుకోవాలి | 281 |
| 49. | మహిళలు రాణించలేని రంగం ఏదీలేదు | 287 |
| 50. | మీలో నమ్మకాన్ని పెంచుకోండి. మీరు అద్భుతాలు సాధించగలరు | 292 |
| 51. | స్త్రీ కుటుంబాన్నీ సమాజాన్నీ నడిపే స్థితిలో వుండాలి | 298 |
| 52. | ఎవరెస్ట్‌ని అధిరోహించటమూ మొదటి అడుగునుంచే ప్రారంభమవుతుంది | 303 |
| 53. | మనిషి అన్నాక నిజాయితీగా వుండాల్సిందే | 309 |
| 54. | మహిళలు మగవారిలా స్వతంత్రంగా వుంటే విశ్వమంతా సౌభాగ్యవంతమవుతుంది | 314 |
| 55. | పిల్లల్ని చక్కగా పెంచితే మరెన్నో విజయగాథలు రూపొందుతాయి | 320 |
| 56. | పురోగతి సాధించాలంటే ప్రపంచం గురించి తెల్సుకోవాలి | 326 |
| 57. | మీరు హేపీగా లేదా అన్‌హేపీగా వుండటం మీ నిర్ణయమే | 333 |

| | | |
|---|---|---|
| 58. | కొత్త ఆవిష్కరణలన్నీ కలలవల్లనే సాధ్యమయ్యాయి | 339 |
| 59. | విజయానికి మంత్రం హార్డ్‌వర్క్ విత్ ఇంటెలిజెన్స్ | 345 |
| 60. | ఆశావాదం అద్భుతాలు చేయగలదు | 351 |
| 61. | తమలోని ప్రతిభను వెలికితెచ్చుకుంటే ప్రతివారూ విజేత కాగలరు | 357 |
| 62. | ఉన్నత వ్యక్తుల్ని గమనించటంగొప్ప విజన్ అవుతుంది | 363 |
| 63. | ఎవరు ఏ పనిచేసినా వీలైనంత ఉత్తమంగా చేయాలి | 369 |
| 64. | ప్రతివారూ స్వేచ్ఛావిహంగంలాంటివారు | 375 |
| 65. | నేర్చుకునే విషయంలో సంతృప్తిపడనవసరంలేదు | 381 |
| 66. | జీవితంలో నిజమైన పెట్టుబడులు మంచిపనులే | 388 |
| 67. | పాజిటివ్ సంఘటనల్ని బహుమతుల్లా పదిలపరుచుకోవాలి | 395 |
| 68. | ఎవరి గురువు వారిలోనే వుంటారు | 401 |
| 69. | ప్రతి సంఘటనలో మనం మంచిని చూడవచ్చు | 407 |
| 70. | మీ ప్రతి ఆలోచనలో, ఆచరణలో మహిళల్ని మగవారితో సమానంగా చూడండి | 413 |
| 71. | మార్పుని అంగీకరిస్తూ వర్తమానంలో బతకటంలోనే అందం వుంది | 419 |
| 72. | బాధ్యతగా వుంటేనే విజయవంతం కాగలం | 426 |

# నేను ప్రపంచంలోని విజేతల్ని చూసి శక్తి పుంజుకుంటాను



## శ్రీమతి వేమూరి ఉషారాణి ఐ.ఎ.ఎస్

కృష్ణాజిల్లా, ఘంటసాలలో 24.11.1962న జన్మించారు. శ్రీ వి.సుదర్శనరావు, శ్రీమతి వి.ఎస్.ప్రశోదిని తల్లిదండ్రులు. భర్త డా॥ఎమ్. కాంతారావు, ఐ.పి.ఎస్. 14.12.1990న ప్రభుత్వోద్యోగంలో ప్రవేశించారు. 18.4.2001న ఐ.ఎ.ఎస్‌కి నియమితులయ్యారు.

# అమ్మాయి జీవితం, కెరీర్ పూర్తిగా తల్లిదండ్రులపైనే ఆధారపడివుంటాయి



## శ్రీమతి వై. శ్రీలక్ష్మి ఐ.ఎ.ఎస్

15.06.1966న జన్మించారు. భర్త శ్రీ గోపీకృష్ణ ఐ.ఎ.ఎస్., 25.08.1988న ఐ.ఎ.ఎస్.గాను ప్రభుత్వోద్యోగంలో ప్రవేశించారు.

# క్రమశిక్షణ ప్రతిచోటా పాజిటివ్ ప్రభావమే చూపుతుంది



## శ్రీమతి కె.దమయంతి ఐ.ఎ.ఎస్

18.06.1960న జన్మించారు. శ్రీమతి కె.పరిపూర్ణలక్ష్మి, శ్రీ కె. గోపాలకృష్ణయ్యలు తల్లిదండ్రులు. భర్త శ్రీ కె.రాజు, ఐ.ఎ.ఎస్. 07.09.1987న ప్రభుత్వోద్యోగంలో ప్రవేశించారు. 1997 లో ఐ.ఎ.ఎస్‌కి నియమితులయ్యారు.

# భర్త నుంచి కోరుకోవాల్సింది కరుణనీ, ప్రేమనే! స్వాతంత్ర్యాన్ని కాదు..



శ్రీమతి ఐ.రాణీ కుముదిని ఐ.ఎ.ఎస్

01.07.1963న జన్మించారు. భర్త శ్రీ వర్మ, ఐ.ఆర్.ఎ.ఎస్. 25.08.1988న ఐ.ఎ.ఎస్.గా ప్రభుత్వోద్యోగంలో ప్రవేశించారు.

# స్త్రీగా పుడితే, మళ్లీ మట్టిలో కలిసేంతవరకూ ఎన్నో కన్నీళ్ళు తాగాలి



## శ్రీమతి ఊర్మిళా సుబ్బారావు ఐ.ఎ.ఎస్

07.10.1952న జన్మించారు. శ్రీమతి చంపకం రాఘవన్, శ్రీ టి.సి.రాఘవన్ తల్లిదండ్రులు. భర్త శ్రీ దువ్వూరి సుబ్బారావు, ఐ.ఎ.ఎస్. 1975లో ఐ.ఎ.ఎస్.గా ప్రభుత్వోద్యోగంలో ప్రవేశించారు.

# స్త్రీలకంటే పురుషులకే పెళ్ళి ఎక్కువ లాభసాటిగా వుంటుంది



## శ్రీమతి శాలినీ మిశ్రా ఐ.ఎ.ఎస్

08.11.1962న జన్మించారు. శ్రీమతి ఐ.పి.మిశ్రా, శ్రీ ఎస్.ఎన్.మిశ్రా తల్లిదండ్రులు. భర్త శ్రీ అజయ్, ఐ.ఎ.ఎస్. 1988లో ఐ.ఎ.ఎస్‌గా ప్రభుత్వోద్యోగంలో ప్రవేశించారు.

# బాధ్యతగా వుంటేనే విజయవంతం కాగలం



## శ్రీమతి పి.ఎస్.జ్యోతి

31.10.1953న జన్మించారు. శ్రీమతి భాస్కరం, శ్రీ డి.వి.రమణారావు తల్లిదండ్రులు. భర్త శ్రీ పి.ఎస్. కిరణ్. పి.ఆర్.కె. ఫార్మసిస్ట్సుకి మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యాపారం.